# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు ఎక్కువ జరిగేలా ఉపాధ్యాయులు పనిచేయాల్సిందే

**దెందులూరు జూన్ 28 నవభూమి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు ఎక్కువ జరిగేలా సంబంధిత గ్రామాల పరిధిలో ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తప్పనిసరిగా పనిచేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని దెందులూరు మండల విద్యాశాఖ అధికారి ఆకెళ్ళ వెంకట వరప్రసాద్ అన్నారు. దెందులూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో మండలంలోని చల్ల చింతలపూడి, పోతునూరు ,కొవ్వలి పలు గ్రామాల ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాల బలోపేతం హాజరు శాతం పెంచడం ఎక్కువమంది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరేలా చూసే విధంగా ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేశారు మండల విద్యాశాఖ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించుకోవాలని ఆధారు లేకపోయినా బడి పిల్లలను బయట ఉంచకుండా పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం శర్మ, గోపన్న పాలెం ఉపాధ్యాయుడు సత్యనారాయణ పోతునూరు హై స్కూల్ హెచ్ఎం జయశంకర్ దెందులూరు బాలికొన్నతో పాఠశాల హెచ్ఎం శ్రీదేవి ఉన్నారు



## దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిని కలిసిన కామిరెడ్డి నాని పలువురు నాయకులు





**దెందులూరు జూన్ 28 నవభూమి** ఎన్నికల్లో గెలిచేందుకు అమలు చేయలేని హామీలు ఇచ్చి అమలు హామీలు చేయకుండా ఏదో చేసినట్లు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తుందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. శుక్రవారం దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం కొండలరావు పాలెం లోని ఆయన నివాసంలో దెందులూరు మండలం వైసీపీ అధ్యక్షుడు , మరియు ఏలూరు జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కామిరెడ్డి నాని పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి నీ మర్యాద పూర్వకం గా కలిసిశారు. ఈ సందర్భంగా అబ్బాయి చౌదరి పార్టీ నాయకులకు కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఇబ్బందులు గురి చేసిన భయపడవద్దని ధైర్యంగా ఎదుర్కొందామని రాబోయేది జగనన్న ప్రభుత్వమని అన్నారు. అబ్బయ్య చౌదరి పలువురు దెందులూరు మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. కలుసుకున్నారు

## బెయేర్షెబా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 50 రోజుల ఉపవాస పండుగలు

### వీరభద్రపురంలో ఉపవాస పండుగలు



**దెందులూరు జూన్ 28 నవభూమి** ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు యందు భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్గంలో దేవునికి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు దెందులూరు మండలం సోమవారపు పాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం బెయేర్షెబా ప్రార్థన మందిరం బ్రదర్ కే సల్మాన్ రాజు అన్నారు.బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు ఈ ఉపవాస పండుగలు జూన్ 27 తారీకు నుండి ఆగస్టు 15 వరకు ఏలూరు ప్రార్థనా మందిరం నందు జరుగును. ఈ ఉపవాస పండుగలకు రెండు తెలుగు రాష్ట్రాలలో నుండి అనేక మంది క్రైస్తవ విశ్వాసులతో పాటు దేశ విదేశాల నుండి అనేకమంది దైవజనులు పాల్గొంటారు. ఈ పండుగలలో వాక్యోపదేశం చేయించి రోగుల కొరకు వ్యాధిగ్రస్తుల కొరకు సమస్యల్లో ఉన్న వారి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు దూరప్రాంతాల నుంచి వచ్చి వారు కొరకు వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయించారు. ఈ వేడుకల గురించి బ్రదర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను తెలుసుకొని క్రీస్తు మార్గంలో జీవించాలని కోరుకున్నారు. ఈ వేడుకలకు బెయేర్షెబా మినిస్ట్రీస్ లో పనిచేస్తున్న దైవజనులు మరియు విశ్వాసులు దూర ప్రాంతంలో నుంచి వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తారు

## ఉప తహసిల్దార్‌గా ఎం.రాజా నియామకం



**మాడుగుల జూన్ 29 నవభూమి** : మాడుగుల మండలం ఉప తహసీల్దార్ గా ఎం.రాజా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన చీడికాడ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఉప తహసిల్దార్ గా పనిచేసిన లక్ష్మయ్య ఇదే కార్యాలయం లో ఎన్నికల డి టి గా బాధ్యతలు అప్పగించారు. కొద్దిరోజుల్లో ఈయనకు తహసీల్దార్ గా పదోన్నతి రానుంది. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఉప తహసీల్దార్ రాజా కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండూరులో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి




**దెందులూరు జూన్ 28 నవభూమి** దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోఆర్డినేటర్ ఆలపాటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆలపాటి నరసింహమూర్తి మాట్లాడుతూ మాజీ ఏఐసీసీ అధ్యక్షులు, మాజీ ప్రధాని, గొప్ప ఆర్థిక సంస్కర్త, బహుభాషా కోవిదుడు, దక్షిణ భారతదేశం నుంచి మొదటి ప్రధాని, తెలుగువారి ముద్దుబిడ్డ గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో దెందులూరు పెదవేగి పెదపాడు ఏలూరు రూరల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మండల పార్టీ అధ్యక్షుడు మిల్లి బాబుకు

# కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసి డైరెక్టర్లు

**దెందులూరు జూన్ 28 నవభూమి** దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎంపికవడంలో కీలక పాత్ర పోషించిన దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నాని బాబు లకు దెందులూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన రామరావుగూడెం శివారు మలక చర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బాలిన కామేశ్వరరావు సతీమణి బాలిన కుమారి, చల్ల చింతలపూడి గ్రామపంచాయతీ కొత్త కమ్మవారి గూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుసులూరి ప్రసాద్, సీతంపేట మాజీ ఎంపీటీసీ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన వైవాక సత్యనారాయణ రాజా, గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా ఎంపికైన మద్దాల దయానందరాజు, సోమవరపుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు నూతన యాస మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లు జ్యోతి లు మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ దెందులూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎన్నికైన సందర్భంగా దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని ని



కలిసి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన దెందులూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఈ సందర్భంగా వారికి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సంపంగి వేణుగోపాల తిలక్, గారపాటి కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు తూంపాటి ఆంజనేయులు, పుసులూరి యుగంధర్, పలువురు టిడిపి కూటమి నాయకులు ఉన్నారు

### ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి

# అన్ని విధాలా సిద్ధం కావాలి

◆ **వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, జూన్ 28 : నవభూమి** ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి, డిఎస్ఓ, సివిల్ సప్లయిస్ డిఎం, ఎల్డిఎం, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సిఎస్డిటిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎల్డీఎంని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పంపిణీ కానీ అన్ పెయిడ్ పెన్షన్లను రెండు రోజుల్లో బ్యాంకుకు తిరిగి కట్టాలన్నారు.సివిల్ సప్లయిస్ సంబంధించి అన్ని ఎఫ్.పి షాపులకు పెండింగ్ లేకుండా రేషన్ సరుకులను వెంటనే అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను శనివారంలోపు 40 శాతం పూర్తి చేయాలని, 30వ తేదీలోపు పూర్తిగా అందించాలన్నారు. సివిల్ సప్లయిస్ అంశాలకు సంబంధించి ఏపీ సేవా సర్వీసెస్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెంబర్ డిలీషన్ ఇన్ రైస్ కార్డ్, కరెక్షన్ ఆఫ్ రాంగ్ ఆధార్ సీడింగ్, రైస్ కార్డ్ యూనిట్స్ ఈ-కేవైసీ, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ ను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి శైలజ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎవర్ని రీకాలింగ్ చేయాలో ప్రజలకు బాగా తెలుసు

◆ **వైసీపీ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన**
◆ **మేము ఇచ్చిన హామీలు నెరవేర్చాం.. కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తాం**
◆ **మీరు ప్రజల వద్దకు వెళ్తే వారే బుద్ధి చెప్తారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం జూన్ 28 నవభూమి** ఎవర్ని రీకాలింగ్ చేయాలి ఎవర్ని ఎక్కడుంచాలన్నది ప్రజలకు బాగా తెలుసునని అందుకే మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మేము ఎన్నికల ముందు ఏం హామీలు ఇచ్చాము ఏవి నెరవేరుస్తున్నామన్నది మాకు స్పష్టత ఉందని అలాగే ప్రజలకు కూడా బాగా తెలుసునని ఎమ్మెల్యే కామెంట్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలు కీలకమైన హామీలు నెరవేర్చేలా చేశారన్నారు. ఇందులో మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటిని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తున్నామని.. అలాగే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి కూడా అమలు కాబోతున్నాయన్నారు. ఇవన్నీ తట్టుకోలేక రీకాలింగ్ అంటూ కొత్త నాటకాలకు వైసీపీ నాయకులు తెర లేపారన్నారు. సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మేము ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని అదే మీరు కుట్రలతో ప్రజల వద్దకు వెళ్తే వారే మీకు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. ఓ వైపు పరామర్శల పేరుతో జగన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలను బలి తీసుకుంటున్నారని ఇంకోవైపు ఆ పార్టీ నాయకులు గతంలో చేసిన తప్పులకు వరుసగా జైలు బాట పడుతున్నారని దగ్గుపాటి విమర్శలు చేశారు. ప్రజల్లో రోజు రోజుకీ మరింత పలుచన అవుతున్నామనే భావనతో ప్రభుత్వంపై ఏదో ?ఒక దుష్ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో రీకాల్ అంటున్నారన్నారు.ప్రజలు వీటిని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

### చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు,జూన్ 28,(నవభూమి)::**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పాతవెల్లంటి గ్రామంలో 3 కోట్ల 11లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని.. విద్యుత్ శాఖ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఒకటికి మూడుసార్లు ఏకధాటిగా తనను భారీ మెజారిటీతో గెలిపించి,కుటుంబ సభ్యుడిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆదరించారన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పట్ల ఆ విశ్వాసం తనకు,తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఎప్పుడూ ఉంటుందన్నారు.ఎన్నికలు ఉన్నా,లేకున్నా నిరంతరం ప్రజలమధ్యనే తాను,తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఉంటామన్నారు. శంకుస్థాపన చేసిన 60 రోజుల్లో పూర్తిచేసి, గొల్లకందుకూరు,నజ్జావురం,కందమూరు, కొత్తవెల్లంటి,పాతవెల్లంటి గ్రామ ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన కరెంటు 5 గ్రామాల ప్రజలకు అందుతుందన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి ఏ పని అడిగిన వెంటనే అనుమతులు ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటకరంగ అభివృద్ధికి సేకరించిన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, జులై 28 (నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సర్క్యూట్ దేవా లయ టూరిజంను ప్రసాద్ స్కీం కింద అమలు చేసేం దుకు యోచన చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్ల డించారు. శనివారం మామిడి కుదురు మండలం పాశర్లపూడి గ్రామం లో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఆహ్లాదకరంగా ఉండేటట్లు పర్యాటక రంగ అభివృద్ధికై స్థల సేకరణ కై గుర్తించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికై కొంతమేర స్థలాన్ని కేటా యించడం జరిగిందని దానికి అనుబంధంగా మరింత విస్తరించాలనే కోణంలో స్థల సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్ల డించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో కె మాధవి, తాహ సిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో భవాని, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసి డైరెక్టర్లు



**దెందులూరు జూన్ 28 నవభూమి** దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా తమను ఎంపిక చేసిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ క జీవితాంతం రుణపడి ఉంటామని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లు గా ఎంపికైన డైరెక్టర్లు దెందులూరు ఎమ్మెల్యే చందన ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నాని బాబు లతో కలిసి దెందులూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన రామరావుగూడెం శివారు మలక చర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బాలిన కామేశ్వరరావు సతీమణి బాలిన కుమారి, చల్ల చింతలపూడి గ్రామపంచాయతీ కొత్త కమ్మవారి గూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుసులూరి ప్రసాద్, సీతంపేట మాజీ ఎంపీటీసీ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన వైవాక సత్యనారాయణ రాజా, గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా ఎంపికైన మద్దాల దయానందరాజు, సోమవరపుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లు జ్యోతి లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎన్నికైన సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ క బొకేనా అందజేసి కృతజ్ఞతలు తెలిపారు .దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని ని కలిసి ప్రత్యేకమైన ధన్యవాదాలు టిడిపి ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు తెలియజేశారు .దెందులూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఈ సందర్భంగా వారికి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సంపంగి వేణుగోపాల తిలక్, గారపాటి కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు తూంపాటి ఆంజనేయులు, పుసులూరి యుగంధర్, నాలుగు మండలాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి కూటమి నాయకులు ఉన్నారు

## గోపన్నపాలెం హైస్కూల్‌కు వాటర్ ఫిల్టర్ బహుకరించిన వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు

**దెందులూరు జూన్ 28 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైద్యం, విద్య ,అభివృద్ధి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ విశేషమైన సేవలు అందిస్తుందని వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్. గద్దం పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ చెక్క మోహన్ కుమార్, రీజనల్ సెక్రటరీ రావిపూడి పద్మావతి అన్నారు. దెందులూరు మండలం గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం డాక్టర్ మరీదు మనోహర్ ఆధ్వర్యంలో వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో వందమంది గోపన్నపాలెం విద్యార్థులకు గోపన్నపాలెం వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ కార్యదర్శి కొప్పిడి శీను సభ్యులు సుబ్బారావు జగదీష్ పసుమర్తి శ్రీను ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం హెచ్ఎం డాక్టర్ మరీదు మనోహర్ కు 16000 విలువచేసే త్రాగునీటి వాటర్ ఫిల్టర్ ను వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు హెచ్ఎం మనోహరకు వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసవి క్లబ్ సభ్యులు.వాసవి క్లబ్, చలవాది సుబ్బారావు ,జగదీష్ సభ్యులు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
ఆదివారం
29 జూన్,2025



## మాజీ సైనికులకు అందిస్తున్న సంపూర్ణ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**బాపట్ల - నవభూమి :** మాజీ సైనికులకు అందిస్తున్న సంపూర్ణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి అన్నారు.మాజీ సైనికులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నారని అధ్యక్ష,కార్యదర్శులు పుట్టా ఆదిశేషా రెడ్డి,షేక్ మొహినుద్దీన్‌లు తెలిపారు.బాపట్ల అసోసియేషన్ నూతన అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి విజయలక్ష్మిపురంలోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో అసోసియేషన్ కమిటి సభ్యులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాజీ సైనికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.మాజీ సైనికులకు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు సంబంధించిన పెన్షన్,స్పర్శ్,పిపిఓ,క్యాంటీన్ స్మార్ట్ కార్డులు,హెల్త్ కార్డులు,పిల్లల ఎడ్యుకేషన్ అలౌన్స్,రికార్డ్ ఆఫీసులకు సంబంధించిన డాక్యుమెంటేషన్ లైఫ్ సర్టిఫికెట్ మొదలగు సేవలు అందిస్తున్నామన్నారు.ఏ సమస్య ఉన్నా ఎవరూ కూడా అధైర్యపడవద్దు అని యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నూతన కమిటీకి అందరూ సహకరించి తద్వారా మాజీ సైనికుల సంక్షేమానికి తోడ్పడాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డితో పాటు జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్,జాయింట్ సెక్రటరీ పీతా సారధి,రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు,బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి,సీనియర్ మాజీ సైనికులు రుక్మదరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్యదర్శుల ధర్నా







**దెందులూరు జూన్ 28 నవభూమి** ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించడంతో పాటు పని భారం తగ్గించి సమయపాలన కొనసాగించాలని, గతంలో ప్రభుత్వ ఇచ్చిన జీవో ప్రకారం శానిటేషన్ పనులను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చూసే విధంగా జీవోను అమలు చేయాలని పంచాయతీ రాజ్ కార్యదర్శులు డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ వ్యవస్థ బలోపేతం కావాలని అలాంటి పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి సిబ్బందిని కేటాయించడం ద్వారా పంచాయతీ వ్యవస్థ బలోపేతం అవుతుందని పంచాయతీ కార్యదర్శులకు సమయపాల లేకపోవడం పని ఎక్కువగా ఉండడం అన్ని పనులు పంచాయతీ కార్యదర్శి అప్పజెప్పడం చాలా ఇబ్బందులు గురవుతూ మనోవేదనకు గురై చాలామంది పంచాయతీ కార్యదర్శులు అనారోగ్యానికి గురై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని వెంటనే ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు సమయపాలన విధించాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలంటూ శాంతియుతంగా ధర్నా నిర్వహించారు అనంతరం జిల్లా కలెక్టర్ కి పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి తమ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని వారు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా నిరసన తెలిపి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు

## రీకాలింగ్ మేనిపెఫ్టో పేరుతో కొత్త దోపిడీకి తెర లేపిన వైసిపి



**అనంతపురం జూన్ 28 నవభూమి** మొన్న గంజాయి, నిన్న బెట్టింగ్, నేడు చీటింగ్ పేరుతో ప్రజలను వైసీపీ నాయకులు మోసం చేస్తూ ప్రజల నుంచి డబ్బులు కొట్టేస్తున్నారని మాజీ గ్రంథాలయ చైర్మన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిరయతి గౌస్ మోద్దిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రీకాలింగ్ మేనిఫెస్టో పేరుతో మరోసారి వైసీపీ తన దొంగ బుద్ధిని బయట పెట్టిందన్నారు. నిన్నటి రోజున ఆనందపురం జిల్లాలో రీకాలింగ్ పేరుతో వైసిపి నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలు వైసీపీ నాయకులు ఓ దగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా జవహర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జవహర్ కాలనీలో బోయ ఎర్రప్ప అనే వ్యక్తి దగ్గరికి వెళ్లి తామిచ్చిన క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేయమని తెలిపారు. బోయ ఎర్రప్ప ఫోన్ తీసుకుని వైసీపీ నాయకులు ఫోన్ పే ను స్కాన్ చేసి అతని అకౌంట్ లో ఉన్న 11వేల రూపాయలను కొట్టేసారన్నారు. నిన్నటి రోజు సాయంత్రం దుకాణం వద్ద సరుకులు కొనుగోలు చేసి డబ్బులు కొట్టడానికి చూడగా అకౌంట్ ఖాళీ చూపించడంతో ఎర్రప్ప లబోదిబోమన్నాడు. వైసీపీ నాయకులు తన డబ్బు కొట్టేశారంటూ బోయ ఎర్రప్ప పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడన్నారు. ఇలా వైసీపీ నాయకులు అధికారం ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకున్నారని, ఇప్పుడు ఇలా ప్రజల డబ్బును కూడా దోచుకుంటూ పబ్బం కడుతున్నారన్నారు. రీకాలింగ్ పేరుతో వైసిపి నాయకులు జిల్లా దగ్గరకు వస్తే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గౌస్ మొద్దీన్ తెలిపారు.

## మీడియాపై బిఆర్ఎస్ దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం

**అనంతపురం జూన్ 28 నవభూమి** హైదరాబాద్ లో మహాన్యూస్ కార్యాలయంలో బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతం కల్గించే చర్యగా భావించాల్సి ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహాన్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం అన్నది తెలంగాణంలో గత కొంతకాలంగా నడుస్తోందన్నారు. దీనిపై మీడియా ప్రతినిధులు తమకు అందిన సమాచారం మేరకు వార్తలు ప్రసారం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మహాన్యూస్ ప్రసారం చేసిన అంశాలు మీకు ఇబ్బంది కల్గించి ఉంటే వాటిని మరో రూపంలో ఖండించాల్సి ఉందన్నారు. లేదా చట్టపరంగా ముందుకెళ్లవచ్చున్నారు. కానీ అవన్నీ మానేసి ప్రజాస్వామ్యంలో ?ఒక రాజకీయ పార్టీగా ఉంటూ బాధ్యత మరిచి ప్రవర్తించడం సరికాదన్నారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ లో ఇలాంటివి జరగకుండా మహాన్యూస్ కు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.





## కలెక్టరేట్‌లో బదిలీ అయిన జిల్లా అధికారులకు
# ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం

◆ బదిలీ అయిన జిల్లా అధికారుల సేవలు స్ఫూర్తిదాయకం ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం, జూన్ 28 నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం సాయంత్రం బాధ్యతాయుత సేవలు అందించి అనంతపురం జిల్లా నుంచి బదిలీపై వెళుతున్న జిల్లా అధికారులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా నుంచి బదిలీపై వెళుతున్న జిల్లా అధికారుల సేవలు స్ఫూర్తిదాయకమైనవని, ఉత్తమమైనవని పేర్కొన్నారు. బదిలీ అయిన జిల్లా అధికారులను సన్మానించడమనే ఒక ఒరవడి, ఒక సాంస్కృతి జిల్లా పరిపాలనలో ఉండాలని తాను భావిస్తానన్నారు. జిల్లాకు నూతనంగా వచ్చినప్పుడు ఎలా అయితే వస్తారో బదిలీ అయి వెళ్ళేటప్పుడు అలానే వెళతారని, వెళ్లిపోయేటప్పుడు జిల్లా అధికారులకు ఒక రిలేషన్ షిప్ ఉంటుందన్నారు. బదిలీ అయినప్పుడు కూడా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించాలని అనుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అధికారి అంటే సంపూర్ణమైన బాధ్యతని, జిల్లా యంత్రాంగంలో పని చేయాలంటే మీలో ఆ నాణ్యత ఉంటుందన్నారు. ఇక్కడ వచ్చాక రకరకాల అనుభవాలు ఉంటాయని, మెమోరీలు ఉంటాయన్నారు. జిల్లా యంత్రాంగంలో ప్రతి అధికారి ముఖ్యమైనవారన్నారు. జిల్లా నుంచి 17 మంది బదిలీ అయిపోతున్నారని, కొంతమంది ఉత్తమ అధికారులు ఉన్నారని, వారి సేవలను కొనియాడారు. ఎక్కడ పని చేసినా సంతోషంగా పని చేయాలని, పైఅధికారులు కింది స్థాయి అధికారుల గురించి నమ్మకంతో ఉండాలన్నారు. బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులు బాగా పనిచేశారని, వారందరికీ అభినందలు తెలిపారు. బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులు ఒక్కొక్కరి గురించి, వారి సేవలు గురించి జిల్లా కలెక్టర్ గుర్తు చేసుకుని కొనియాడారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మాలోల మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులకు జిల్లా యంత్రాంగం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులను చిరు జ్ఞాపిక అందించి శాలువా కప్పి జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం అందరితో గ్రూప్ ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, డ్రగ్స్ ఎడి వీరకుమార్ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, బదిలీ అయిన అధికారులు డ్రగ్స్ ఎడి రమేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఏపిఐఐసి జెడ్ఎం సోనీ, హాండ్ లూమ్స్ ఎడి శ్రీనివాస్ రెడ్డి, ఆర్కియాలజీ ఎడి రజిత, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆంజనేయులు, ఉపాధి కల్పన అధికారి ఏ.కల్యాణి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవగా మార్చారు

◆ స్వార్థ రాజకీయాల్లో జగన్ నెంబర్ వన్‌లి ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి



**అమలాపురం. జూన్28.( నవభూమి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించారు అనంతరం అమలాపురంలో ఏర్పాటుచేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో. ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకుండా అన్నదాత దుఖీభవగా మార్చారని పిసిసి వైయస్ షర్మిల రెడ్డి విమర్శించారు సూపర్ సిక్స్ హామీలు సూపర్ ప్లాప్ అని ఎద్దేవా చేశారు అర్హత పేరుతో సగం మంది రైతులకు అన్నదాత సుఖీభవ నుంచి కోత పెడుతున్నారు రాష్ట్రంలో 93 లక్షల మంది . రైతులు ఉంటే 47 లక్షలకు. మందికి ఈ పథకం వర్తించటం ఏంటి అని మిగతా రైతులు అన్యాయం చేయటమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు . స్వార్థ రాజకీయాల్లో జగన్ నెంబర్ వన్ అని వైసిపికి చిత్తశుద్ధి ఉంటే బిజెపి మీద కూడా పోరాడాలని అన్నారు వైసిపికి ఏది లాభమో దాని మీదే కొట్లాడుతారు స్వార్థ రాజకీయాలు చేసే వారిలో జగన్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నారు అని రాష్ట్రంలో బిజెపిని ఎదిరించే దమ్ము ఒక కాంగ్రెస్ కి మాత్రమే ఉందని వచ్చే నాలుగేళ్లలో సముద్ర కెరటాల లాగా ఉప్పొంగుతూ ఫోర్స్ గా ఎదుగుతామని పిల్ల కాలువలు అన్ని మా పార్టీలోనే . చేరాల్సిందేనని మా కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు లు ఏవి లేవని అన్నారు. ముందుగా జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జీలు పని తీరును. జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబును కూలం కుశంగా అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ కొండేటి చిట్టిబాబు కామన ప్రభాకర్ రావు. గిడుగు రుద్రరాజు. జిల్లాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు. మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా బంద్



**విశాఖపట్నం, నవభూమి:-** నగరంలో 90 శాతం ప్రాంతాలకు శుక్రవారం నీటి సరఫరా నిలిచిపోయింది. ఒక్క స్టీల్ ప్లాంటు మినహా జిల్లాలో మిగిలిన పరిశ్రమలన్నీ నీటికి కటకటలాడాయి. చాలా వాటిల్లో ఉత్పత్తికి విఘాతం కలిగింది. జీవీఎంసీలో నీటి సరఫరా విభాగంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మెకు దిగడమే దీనికి ప్రధాన కారణం.వేతనాలు పెంచాలని అవుట్‌సోర్సింగ్ కార్మికులు చాలాకాలంగా కోరుతుండగా, గత డిసెంబరులో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. ఒక్కొక్కరికి రూ.6 వేలు చొప్పున జీతం పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ విభాగంలో మొత్తం 1,274 మంది పనిచేస్తుండగా దీనివల్ల 900 మందికి ప్రయోజనం కలుగుతుంది. మే నెల నుంచి జీతాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. అయితే అకౌంట్స్ విభాగం దీనికి అభ్యంతరం వ్యక్తంచేస్తుంది. ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండా కేవలం కౌన్సిల్ తీర్మానంతో వేతనాలు పెంచడానికి అవకాశం లేదని ఆ ఫైల్‌ను ఆపేసింది. దాంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మే నెలకు సంబంధించి పాత జీతాలే వచ్చాయి. దాంతో వారు సమ్మెకు దిగుతామని ఈ నెల మొదటి వారంలో ప్రకటించారు. నగరంలో యోగాంధ్ర కార్యక్రమం ఉన్నందున 15 రోజులు సమయం కావాలని మేయర్ పీలా శ్రీనివాసరావు వారిని కోరారు. అయితే తాజాగా జూన్ నెలకు సంబంధించిన వేతనాలు కూడా పాత విధానంలో ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియడంతో జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్, లేబర్ యూనియన్ శుక్రవారం నుంచి సమ్మె చేయనున్నట్టు గురువారం ప్రకటించింది. ఈ విషయం తెలిసినా అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ వారితో సంప్రతింపులు జరపలేదు. దాంతో కార్మికులు చెప్పినట్టుగానే శుక్రవారం సమ్మెకు దిగడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. దాంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడ్డారు. నగరంలో పెద్ద పెద్ద అపార్టుమెంట్లన్నీ జీవీఎంసీ నీటిపైనే ఆధారపడుతున్నాయి. వాటిలో వేలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. చాలా అపార్టుమెంట్లలో ట్యాంకులు ఖాళీ అయిపోయాయి. బయట నుంచి తెప్పించుకుందామన్నా అక్కడ కూడా సిబ్బంది సమ్మెలో ఉన్నారు.జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్ నగరంలో లేరు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఇతర ప్రాంతాల పర్యటనలో ఉన్నారు. మిగిలిన ప్రజా ప్రతినిధులు నగరానికి ఇద్దరు మంత్రులు రావడంతో వారితో కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు కార్మిక సంఘాలతో చర్చలు జరపగా, వారు పెంచిన జీతాలు ఈ నెల నుంచి ఇస్తేనే పనిచేస్తామని, అంతవరకు సమ్మెలోనే ఉంటామని చెప్పి బయటకు వచ్చేశారు. దాంతో శనివారం కూడా నీటి సరఫరా నిలిచిపోయే పరిస్థితి ఎదురైంది. చాలామంది ప్రజా ప్రతినిధులకు నగరంలో నీటి సరఫరా లేదని, ఉద్యోగులు సమ్మె చేస్తున్నారనే విషయం కూడా తెలియకపోవడం గమనార్హం.ప్రత్యామ్నాయ ఏర్పాట్లు...ఫలితం అంతంత మాత్రం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ మాట వింటారని ఉన్నతాధికారులు ధీమాగా ఉండి శుక్రవారం సాయంత్రం వరకూ ఏమీ పట్టించుకోలేదు. వారు సమ్మె కొనసాగిస్తామని స్పష్టంచేయడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిపెట్టారు. ఉద్యోగులు ఎవరూ సెలవులు తీసుకోవద్దని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం అంతా అప్రమత్తంగా ఉండి, వార్డు సచివాలయాల ఎమినిటీస్ (సౌకర్యాలు) కార్యదర్శితో నీటి సరఫరాను పర్యవేక్షించాలని ఆదేశాలు ఇచ్చారు. 98 వార్డులను సందర్శిస్తూ నీరు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. జోనల్ కమిషనర్లకు బాధ్యతలు అప్పగించారు.నీటి సరఫరా వీజీ కాదు నగరానికి నీటి సరఫరా చేయడం అంటే అంత తేలికైన విషయం కాదు. రైవాడ, తాటిపూడి రిజర్వాయర్ల వద్ద నీటి పంపింగ్‌ను పర్యవేక్షించే సిబ్బంది ఉండాలి. ఏలేరు కాలువ నుంచి గ్రావిటీ ద్వారా వచ్చే నీటిని నిర్వహించే వారు ఉండాలి. అక్కడి నుంచి వచ్చిన నీటిని నగరంలో గల రెండు వేలకు పైగా ట్యాంకులకు ఎక్కించాలి. ఆ నీటిని మళ్లీ బూస్టర్ పంపింగ్ స్టేషన్ల ద్వారా సరఫరా చేయాలి. ప్రతి వార్డుకు టర్న్ కాక్‌లు వెళ్లి నీటి సరఫరా వాల్వ్‌లు విప్పితేనే ఆ ప్రాంతానికి నీరు అందుతుంది. ఈ క్రమంలో వాల్వ్ చెకర్లు, వాటర్ క్వాలిటీ తనిఖీ చేసేవారు ఇంకా అనేక మంది పనిచేయాల్సి ఉంటుంది. పై నుంచి నీరు రాకుండా వార్డు సచివాలయాల సిబ్బంది ఏమీ చేయలేరు.

## జిల్లా ఎలక్ట్రానిక్ ఓటింగ్ వివి ప్యాట్లు గోదాముల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. జూన్ 28.(నవభూమి ప్రతినిధి)** జిల్లా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివి ప్లాట్లు గోదాముల వద్ద ఏర్పాటుచేసిన పటిష్ట భద్రతను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పరిశీలించారు. శనివారం స్థానిక ఏఎంసీ కళాశాల మూడు అంతస్తుల నందు భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పరికరాలు అమర్చిన గోదావరి ఆయన గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఓటింగ్ యంత్రాల స్థితిగతులను పరిశీలించి భద్రతకై చేపడుతున్న చర్యలను అక్కడ అధికారులు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పటిష్ట భద్రతా నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని అనునిత్యం రెవిన్యూ ఎన్నికల సిబ్బంది అగ్నిమాపక పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాములు వద్ద సీసీ కెమెరాలు పనితీరు అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సంతకాలు చేయించారు ఈ భద్రత ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదన అందించడం జరిగిందన్నారు ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాలు పర్యవేక్షణతో గట్టిగా ఉంచాలన్నారు ఈ తనిఖీ పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ వెంట ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున వడ్డీ నాగేశ్వరరావు. తెలుగుదేశం తరఫున డి రమణ కుమార్. డిఆర్ఓ రాజకుమారి. ఉప తాసిల్దార్ శివరాజ్ .

## పేదలకు బియ్యం నిత్య సరుకులు దుస్తులు అందిస్తూ సేవా కార్యక్రమాలు

దూసుకుపోతున్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ





**దెందులూరు జూన్ 28 నవభూమి** ఏలూరు జిల్లాతో పాటు చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు దుస్తులు బియ్యం నిత్యవసర సరుకులు అందిస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి నియోజకవర్గ ముఖ్య నాయకులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. 1983 నుండి తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం పనిచేస్తూనే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరికి టికెట్ కేటాయించిన అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం పనిచేస్తూ సేవా కార్యక్రమాల్లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు దూసుకుపోతున్నారు పేదలకు దుస్తులు దుప్పట్ల అందిస్తూ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంతో పాటు కూటమి విజయవంత అవడంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కొక్కిరిగడ్డ జయరాజు విశేషమైన సేవలందిస్తూ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ కోసం పని చేస్తున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కు గౌరవప్రదమైన నామినేట్ పోస్ట్ ఇవ్వాలని ఎప్పటినుండో జిల్లా వ్యాప్తంగా కొక్కిరిగడ్డ అభిమానులు కోరుతున్నారు త్వరలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జయరాజును సేవలను గుర్తించాలని జయరాజు అభిమానులు పెద్ద స్థాయిలో కోరుకుంటున్నారు

## బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నివేళలా అన్ని రకాల వైద్య సేవలు



**బాపట్ల - నవభూమి :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతము అన్ని విభాగాలకు 23 మంది వైద్యులను పంపగా 21 మంది వైద్యులు డ్యూటీలో ఉన్నారని బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ అన్నారు.పదోన్నతి పొందిన వైద్యుల ఖాళీలు రెండు ఉన్నాయని 19 మంది స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉన్నారని, ల్యాబ్ , మందులకు ఎటువంటి సమస్య లేదని, సర్జికల్ వాటి కొరకు లోకల్ లో కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఫండ్ అందజేశారని, గుండెకు సంబంధించి స్టంట్ ప్లేస్ లో ఇంజక్షన్ హాస్పటలో అందుబాటులో ఉన్నప్పటినుండి ఇప్పటివరకు 46 మందికి గాను 44 మంది ప్రాణాలు కాపాడగలిగామని, ఎల్లవేళలా నాలుగు ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయని బాపట్ల పట్టణ , రూరల్ ప్రాంత ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ తెలిపారు.

## భారతదేశంలో 20 శాతం మధుమేహం, హృద్రోగంలతో బాధపడుతున్నరు

**బాపట్ల - నవభూమి :** ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో కంటే మనదేశంలోనే మధుమేహం, హృద్రో గంలతో బాధపడుతున్నవారు అధికంగా ఉన్నారని ప్రముఖ హృద్రోగ వైద్యులు డాక్టర్ రవిశంకర్ జంధ్యాల అన్నారు.మన దేశంలో 20 శాతం మంది ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారని ఆయన వివరించారు. శనివారం పి ఎస్ కె కళాశాల కరస్పాండెంట్ పేరలి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నర్సింగ్ కళాశాల లో జరిగిన ఆరోగ్య అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవనశైలిని మార్చుకోవడం ద్వారానే, ఈ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఆయన చెప్పారు. తగినంత వ్యాయామం, నిద్ర, మితాహారం, మానసిక ప్రశాంతత లతో కూడిన జీవనమే మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుందని డా. రవి శంకర్ వివరించారు. మనసు,శరీరం పూర్తి సమన్వయంతో ఉంటేనే సమగ్రమైన ఆరోగ్య లభిస్తుందని తెలిపారు.ఫోరం ఫర్ బెటర్ బాపట్ల, పి ఎస్ కే నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యు ఎ జి కె మూర్తి అధ్యక్షత వహించారు. విజయవాడ పూర్వ మేయర్ జంధ్యాల శంకర్,ఫోరం కార్యదర్శి డా.పి సి సాయిబాబు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం పూర్వ మేయర్ జంధ్యాల శంకర్ డాక్టర్ రవిశంకర్ జంధ్యాల లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో మానం అప్పారావు, మద్దుల నరసింహారావు, బాజీ, పంగులూరి హరి ప్రసాద్, కరణం రవీంద్ర, వంకాయలపాటి హరిబాబు, కేశవులు, తోట రామాంజనేయులు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

### పట్టణ ఎస్సైలు విజయ్ కుమార్,చంద్రావతి





**బాపట్ల - నవభూమి :** కళాశాల,పాఠశాల వద్ద విద్యార్థినిలను,బాలికలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని పట్టణ ఎస్సైలు విజయ్ కుమార్,చంద్రావతి సూచించారు.బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పర్యవేక్షణలో శనివారం సూర్యలంక రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బాపట్ల పట్టణ ఎస్సైలు విజయ్ కుమార్,చంద్రావతి ఆకతాయిలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో యువకులు రాష్ డ్రైవింగ్ చేసిన,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన సహించేదన్నారు.ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని వాహనదారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై చంద్రావతి మాట్లాడుతూ పాఠశాల,కళాశాల విద్యార్థినీలను కలిసి ప్రత్యేకంగా వారి సమస్యలేమన్నా ఉన్నాయా లేదా అని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.ఆకతాయిల పట్ల ఏమైనా పాఠశాల నుండి ఇంటికి వెళ్లేటప్పుడు మార్గమధ్యలో ఎవరైనా ఆకతాయిలు వేధిస్తున్నట్లు ఉన్న మాకు తెలియజేయాలని విద్యార్థినిలకు సూచించారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు భార్గవి హై స్కూల్ విద్యార్థులు ఎంపిక




**బాపట్ల- నవభూమి :** బాపట్ల జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు బాపట్ల జిల్లాహ్యాండ్ బాల్ అసోసియేషన్ వారు నిర్వహించిన హ్యాండ్ వాల్ పోటీ లలో కర్లపాలెం భార్గవి హై స్కూల్ కు చెందిన నలుగురి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల సెక్రటేరియన్ కరస్పాండెంట్ పీవీ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా పివి సురేష్ మాట్లాడుతూ హ్యాండ్ వాల్ సెలక్షన్స్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన 9వ తరగతి చెందిన డి వెంకటేష్ రెడ్డి, ఉమామహేశ్వర మణికంఠ రెడ్డి, షేక్ ఆసిమాలి, షేక్ ఇర్ఫాన్ లు ఈనెల 29వ తేదీ నుండి 30వ తేదీ వరకు నెల్లూరు జిల్లా కావలిలో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి హ్యాండ్ వాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి నంగు శివారెడ్డి ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, జూన్ 28 నవభూమి** సచివాలయ ఉద్యోగుల బదిలీలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల బదిలీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా చేపట్టాలన్నారు. రేషనలైజేషన్ ప్రకారం సచివాలయం వారిగా బదిలీలు చేపట్టాలన్నారు. నకిలీ సర్టిఫికెట్లు తీసుకువస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, సొంత మండలానికి ఇవ్వడానికి వీలు లేదన్నారు. ప్రశాంతంగా, ఎలాంటి సమస్య లేకుండా సచివాలయ ఉద్యోగుల బదిలీలను నిర్వహించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.లిఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డీఎస్పీ మహబూబ్ బాషా, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సర్వే ఏడి రూప్లా నాయక్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం



**బిక్కవోలు, నవభూమి:-** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని టీడీపీ నియోజవర్గ ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు సూచించారు. బలభద్రపురం ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం సంస్థాగత ఎన్నికలు-2025లో భాగంగా గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా గ్రామ కమిటీలు, బూత్ లెవెల్ కన్వీనర్, కో కన్వీనర్ల నియామకం కోసం నియోజకవర్గ ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో టీడీపీ నేతలు, కార్యకర్తలకు సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా అప్పారావు మా ట్లాడుతూ బూత్ లెవెల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలోనే కమిటీలను పూర్తి చేసి అధిష్ఠానానికి పంపిస్తామన్నారు. మ నోజ్ మాట్లాడుతూ టీడీపీ గ్రామ శాఖలో అధ్య క్షుడిగా ఓసీ వర్గం వ్యక్తిని నియమిస్తే, ఎస్సీ లే దా బీసీల వర్గాల వ్యక్తులను ఉపాధ్యక్షులు లేక ప్రధాన కార్యదర్శిగా నియమించాలని పార్టీ ఆదేశించిందన్నారు. బూత్ లెవెల్లో వున్న సమస్యలు తెల్సుకుని పరిష్కరించేందుకు కమిటీలను నియమిస్తున్నట్టు చెప్పా రు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్నికల పరిశీలకుడు నాదెండ్ల శ్రీరామ్చౌదరి, 4 మండలాల పరిశీలకులు ఆంధ్రు అనిల్, రొంగల సత్యనారాయణ, లంక సత్యనారాయణ, టి.సత్యనారాయణ, నాయకులు తమలంపూడి సుధాకరరెడ్డి, సిరసపల్లి నాగేశ్వరావు, కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, జుత్తుగ కృష్ణ, వెలుగుబంట్ల సత్తిబాబు, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, పాలచర్ల చౌదరి, ఆళ్ల గోవిందు, కర్రి శేషారత్నం పాల్గొన్నారు.

## అనపర్తిలో వైసీపీకి షాక్



**అనపర్తి, నవభూమి:-** అనపర్తిలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. వైసీపీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నలుగురు ఎంపీటీసీలు శుక్రవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. విజయవాడ కుంచనపల్లిలోని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనపర్తి వైసీపీకి చెందిన ఎంపీపీ అనసూరి సూర్యనారాయణ(బుజ్జి), ఎంపీటీసీ పద్మావతి, కుతుకులూరు ఎంపీటీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పులగం బులిరెడ్డి, రామవరం ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, పెడపర్తి ఎంపీటీసీ తమలంపూడి మణిలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామన్నారు.వీరి వెంట సత్తి దేవదానరెడ్డి, తేనెల శ్రీనివాస్, కర్రి చిన్నారెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు.

## ప్రజాప్రభుత్వానికి ఆశీస్సులు అందించండి



**సింగరాయకొండ, నవభూమి:-** .రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న ప్రజాప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఇవ్వాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదురు రూ.61 లక్షలతో నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్కు కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో కందుకూరు రోడ్డు సెంటర్లో అన్నాక్యాంటీన్ నిర్మాణాన్ని ప్రారంభించగా, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాని నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపేసిందని తెలిపారు. ప్రస్తుతం అన్నాక్యాంటీన్ల డిజైన్ మారినందున ఆస్థలం సరిపోకపోవడంతో మార్చామన్నారు. కార్మికులు, పేదలు అధికంగా ఉండే ఇక్కడే తొలిప్రాధాన్యతగా క్యాంటీన్ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్యాంటీన్లో రూ.5 ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం పెడతారన్నారు. గుంతలమయంగా ఉన్న ట్రంకురోడ్డు నిర్మాణానికి మార్చి తరువాత బడ్జెట్లో నిధులు తీసుకొచ్చి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మండల ప్రజల ఎదుర్కొంటున్న ఈనాం భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం మంత్రుల ఉపసంఘం కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. మూలగుంటపాడు భూముల రిజిస్ట్రేషన్ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీఇచ్చారు. కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ మూడు నెలలలోపు అన్నా క్యాంటీన్ నిర్మాణం పూర్తవుతుందన్నారు. అనంతరం ఎస్సీ బాలుర వసతిగృహం ఆధునికీకరణ పనులను వారు పరిశీలించారు. అనంతరం వాడుకలో లేని ఆర్అండ్బీ గెస్ట్హౌస్ పరిశీలనకు వెళ్లగా తాళాలు వేసి ఉండటంతో వినియోగంలోకి తీసుకొచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ను కోరారు. తదనంతరం నిర్మాణంలో ఉన్న కూరగాయల మార్కెట్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మానాయక్, ఎంపీడీవో జయమణి, టీడీపీ మండల అధ్యక్షుడు సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, సంధానీబాషా, సన్నెబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, సుదర్శి చంటి, గాలి హరిబాబు, బ్రహ్మయ్య, గిరి, గుదే వెంకటేశ్వర్లు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు



**విశాఖపట్నం, నవభూమి:-** అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ రాబోయే నాలుగేళ్లలో ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థ సారథి పేర్కొన్నారు. గృహ నిర్మాణంపై హౌసింగ్, విద్యుత్, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులతో శు క్రవారం ఆయన కలెక్టరేట్లో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. లేఅవుట్లలో మౌలిక సదుపాయాలపై ప్రత్యే కంగా దృష్టిసారించామన్నారు. తాగునీటి కోసం ప్రభుత్వం నుంచి కూడా నిధులు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం పనులు మొదలైన వాటిని 100 శాతం పూర్తిచేయాలని, గ్రౌండ్ కానీ వాటిని ప్రారంభించవద్దన్నారు. గతంలో అనర్హులకు ఇచ్చినట్టయితే వారిని తొలగించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మా ణంలో ప్రగతి చూపని కాంట్రాక్టర్లను ఉపేక్షించేది లేదన్నారు. హౌసింగ్ అధికారులు రోజువారీ లక్ష్యాలు విధించుకుని, ఈ ఏడాది చివరి నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయా లన్నారు. హుద్హుద్ ఇళు అప్పటి జాబితా ప్రకారమే లబ్ధిదారులకు అందించాలన్నారు. ముదపాక లేఅవుట్పై కోర్టు కేసును జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు రైతులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ లేఅవుట్లలో తాగునీటి కోసం జీవీఎంసీ కౌన్సిల్ ఆమోదం తీసుకుని మొదటి దశలో రూ.20 కోట్లు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నుంచి కొన్ని నిధులు మంజూరు చేయించా లన్నారు. గడిచిన మూడు నెలలుగా జిల్లాలో ఇళ్ల నిర్మాణం వేగవంతమైందన్నారు. 2026 మార్చిలోగా నూరుశాతం పూర్తిచేస్తామని కలెక్టర్ వెల్లడించారు. సమావేశంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్బాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో భవానీశంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, హౌసింగ్ సీఈ రామ్మోహన్రావు, పీడీ సత్తిబాబు, ఈఈలు, డీఈలు పాల్గొన్నారు.

## జూ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



**విశాఖపట్నం-నవభూమి:-** విశాఖపట్నం జంతు ప్రదర్శనశాల (జూ)ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్న సింగపూర్ జూ తరహాలో విశాఖ జూను అభివృద్ధి చేయాలనేది ప్రజా ప్రతినిధుల ఆలోచన. విశాఖపట్నం జూ 625 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అందులో 300 ఎకరాలు కొండ. మిగిలిన 325 ఎకరాల్లో జంతువులను సంరక్షిస్తున్నారు. దీనికి ఎదురుగా కంబాలకొండ అభయారణ్యం ఉంది. ఈ రెండింటినీ కలిపి అభివృద్ధి చేయనున్నారు.విశాఖ జూలో వంద రకాల జంతువులు వేయి వరకూ ఉన్నాయి. ప్రస్తుతం అధికారులు జంతు సంతతిని సంరక్షించడంతో పాటు వాటి సంఖ్య పెంచడంపైనా దృష్టిపెట్టారు. వైల్డ్ డాగ్లను ప్రభుత్వం అంతరించిపోతున్న జాతిగా గుర్తించింది. వాటిని ఇక్కడ ప్రత్యేకంగా సంరక్షిస్తూ కొత్తగా జన్మించిన వాటిని ఇతర జూలకు పంపుతున్నారు. ఆ జాతికే చెందినవే 40 వరకు ఉండడం గమనార్హం.పర్యాటక అభివృద్ధి కోసం సింగపూర్ జూ కూడా విస్తీర్ణంలో దాదాపుగా విశాఖపట్నం జూలానే ఉంటుంది. కాకపోతే అక్కడ జంతువుల సంఖ్యతో పాటు సందర్శించే వారి సంఖ్య కూడా అధికమే. ఏటా 5 కోట్ల మంది ఆ జూను సందర్శిస్తుంటే...విశాఖ జూని సందర్శించే వారి సంఖ్య ఎనిమిది లక్షలకే పరిమితంగా ఉంది. సింగపూర్ ప్రభుత్వానికి జూ ద్వారా ఏడాదికి రూ.7 వేల కోట్ల ఆదాయం వస్తోంది. సింగపూర్ ప్రజలతో పాటు ఇతర దేశాలవారు చూసిన జూనే మళ్లీ మళ్లీ చూడడానికి వెళుతుంటారు. జంతువులతో అనుబంధం పెంచుకుంటున్నారు. ఇక్కడ కూడా లాంటి వాతావరణమే తీసుకురావాలని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సింగపూర్ జూను నిర్వహిస్తున్న మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధులను ఇటీవల విశాఖపట్నం రప్పించి జూ మొత్తం చూపించారు. ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి వారితో మాస్టర్ ప్లాన్ తయారుచేయించారు. పర్యాటకులకు మరిన్ని వసతులు, సదుపాయాలు, వారిని ఆకర్షించే అంశాలు అందులో ఉండేలా సూచనలు చేశారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. అక్కడి నుంచి కేంద్రానికి సమర్పిస్తారు. ఆమోదం లభిస్తే నిధులు వస్తాయి. మాస్టర్ ప్లాన్కు అనుగుణంగా అభివృద్ధి చేస్తారు.

## లంబసింగిలో టెంట్ సిటీ

**చింతపల్లి, నవభూమి:-** ఆంధ్ర కశ్మీర్ లంబసింగిలో అతిథులకు ఆతిథ్యమిచ్చేందుకు టెంట్ సిటీ, క్యారవాన్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా రెవెన్యూ, అటవీశాఖ అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. ప్రతి ఏడాది లంబసింగిని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. పర్యాటక సీజన్లో లక్షల్లో దేశ, విదేశీ పర్యాటకులు లంబసింగిని సందర్శిస్తున్నారు. దీంతో పర్యాటకులను ఆకర్షించే విధంగా మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు స్థానిక గిరిజనులకు స్వయం ఉపాధి అవకాశాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఈ మేరకు టెంట్ సిటీలు, క్యారవాన్ టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు అటవీ, రెవెన్యూశాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు.ఆంధ్ర కశ్మీర్గా గుర్తింపు పొందిన లంబసింగి సముద్రమట్టానికి 3,800 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ వాతావరణం భిన్నంగా వుంటుంది. మూడు కాలాల్లోనూ లంబసింగి పరిసర ప్రాంతాలు చల్లని వాతావరణం కలిగి వుంటాయి. వేసవిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36-38 డిగ్రీలకు మించి నమోదు కాదు. శీతాకాలంలో సున్న, మైనస్ డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. పచ్చని అడవులను తాకుతూ శ్వేతవర్ణంలో పయనించే మంచు మేఘాలు, శీతల వాతావరణం లంబసింగి సొంతం.

## మహాన్యూస్ కార్యాలయంపై దాడి - తీవ్రంగా ఖండిస్తున్న ముస్లిం సంక్షేమ సంఘం

### జిల్లా ఉపాధ్యక్షులు సర్దార్ ఖాన్



**మేదరమెట్ల, జూన్ 28 (నవభూమి)** ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని చెప్పుకుంటున్న తరుణంలో, వాస్తవాలను వెలికి తీసే ప్రయత్నాల్లో ఉన్న మీడియా సంస్థలపై దాడులు ఆందోళనకరం. తాజాగా మహాన్యూస్ మీడియా కార్యాలయంపై జరిగిన దాడిని ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు సర్దార్ ఖాన్ తీవ్రంగా ఖండించారు.మీడియాతో మాట్లాడిన సర్దార్ ఖాన్ "ఇది కేవలం మహాన్యూస్పై దాడి కాదు, అన్ని స్వతంత్ర మరియు ధైర్యంగా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లే మీడియా వేదికలపై జరిపిన దాడిగా పరిగణించాలి. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేయడం పౌరుల హక్కు. ఆ స్వేచ్ఛను నొక్కిపెట్టే ప్రయత్నాలు అత్యంత దుర్మార్గమైనవే," అని పేర్కొన్నారు.స్వేచ్ఛగా ప్రశ్నించే గొంతులను నిశ్శబ్దం చేయాలన్న ప్రయత్నాలు ప్రజాస్వామ్యాన్ని భయపెడతాయన్న ఆయన, ఇటువంటి చర్యలను తక్షణమే అరికట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. మహాన్యూస్ సంస్థకు సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించిన ఆయన, దాడి వెనుక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు."మీడియా స్వేచ్ఛను పరిరక్షించడమే ప్రజాస్వామ్య పరిరక్షణకు తొలి అడ్డుగట్టు," అని సర్దార్ ఖాన్ స్పష్టం చేశారు.

## పోకు రైతులకి కన్నీళ్లు అడ్డుకట్ట వెయ్యండి

### రోజు రోజుకి తగ్గుతున్న పొగాకు ధరలు

**మర్రిపాడు-నవభూమి:** గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పొగాకు రైతులకి ధరలు నిరాసే పరిస్థితి ఏర్పడుతుందని ఈ ధరలు రోజురోజుకీ ధరలు తగ్గిస్తున్నారని ఈ విధంగా ఉంటే పొగాకు రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పొగాకు రైతులు తెలియజేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత సంవత్సరానికి కన్నా ఈ సంవత్సరం పొగాకు బ్యారని మీద కనీసం రెండు లక్షలు ఖర్చు ఎక్కువైందని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఒకపక్క ఉత్పత్తి ఖర్చు పెరిగినప్పటికీ రేట్లు తగ్గించడం చాలా బాధాకరమని అన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని పొగాకు రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు

## మహా న్యూస్ చానల్ కార్యాలయంపై దాడిని ఖండించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం జూన్ 28 నవభూమి** హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని ఏదైనా వ్యతిరేక వార్తలు మీడియాలో వచ్చే కథనాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత వ్యక్తులు మీడియా ద్వారా ఖండించాలన్నారు . లేదా న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకారం లీగల్ గా ప్రొసీడ్ కావచ్చని ఇలా దాడులకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అందుకు కారకులైన వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియా ద్వారా కోరారు.

## పారదర్శకంగా రేషనలైజేషన్ ఆప్షన్ ప్రక్రియ పూర్తి

### కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు,జూన్ 28,(నవభూమి)::** ప్రభుత్వ నిర్దేశాల మేరకు గ్రామ వార్డు సచివాలయ విభాగం చేపట్టిన రేషనలైజేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ తెలియజేశారు.నెల్లూరు నగరపాలక సంస్థతో పాటు,వివిధ మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు సచివాలయ కార్యదర్శుల రేషనలైజేషన్ ప్రక్రియను కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్, సమావేశ మందిరం,కార్యాలయం ప్రాంగణం ప్రాంతాలలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తో పాటుగా వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు ప్రక్రియను పర్యవేక్షించారు.కమిషనర్ మాట్లాడుతూ ఆప్షన్ ప్రక్రియను నేడు పూర్తి చేసామని,ఉద్యోగులకు వార్డుల కేటాయింపు ప్రక్రియను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించి రేషనలైజేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.



# అనుమతుల మేరకే లేఅవుట్ల నిర్మాణాలను చేపట్టండి



**నెల్లూరు,జూన్ 28,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అనుమతుల మేరకే లే ఔట్ ల నిర్మాణాలను చేపట్టాలని,నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ గుండ్లపాలెం ప్రాంతంలోని లేఅవుట్ ను కమిషనర్ శనివారం సందర్శించారు. లేఔట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసి,లేఔట్ కు సంబంధించిన అన్ని అనుమతుల పత్రాలను కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని అన్ని నిర్మాణాలు అనుమతుల మేరకే నిర్మించుకునేలా పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు.అనధికార కట్టడాలు, అనుమతులు అతిక్రమించిన భవనాలకు నోటీసులు జారీ చేసి ఛార్జ్ షీటులు దాఖలు చేయాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులను హెచ్చరించాలని కమిషనర్ ఆదేశించారు.స్థానిక అపోలో హాస్పిటల్ రోడ్డు సమీపంలో పీపుల్స్ పార్కును కమిషనర్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు,వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మహా విష్ణు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి



**మాడుగుల జూన్ 29 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో జరుగుతున్న జగన్నాథ స్వామి వారి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు శ్రీ మహా విష్ణు మూర్తి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీ మహా విష్ణు మూర్తి అవతారం లో ఉన్న స్వామి వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ప్రతి రోజూ స్వామి వారు దశావతారం లో కనిపించనున్నారు.కాబట్టి ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 8 వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ అర్చకులు తెలిపారు.

## జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు,జూన్ 28,(నవభూమి)::**నెల్లూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో నెల్లూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీనివాసరెడ్డిని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మర్యాదపూర్వకంగా కలిసి.. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.

## నా ఫోన్ టాపింగ్ చేశారు :షర్మిల రెడ్డి



**అమలాపురం. జూన్28.(నవభూమి ప్రతినిధి)** తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి సంచలన వాక్యాలు చేశారు అమలాపురంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ చేయటం వాస్తవమని తన ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు స్వయంగా వైవి సుబ్బారెడ్డి తన ఇంటికి వచ్చి చెప్పారున్నారు. ఫోన్ టాపింగ్ చేయటం అనేది దారుణమైన చర్యని ఇది ఇన్వెస్ట్రేషన్ ఆఫ్ ప్రైవసీ అన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని షర్మిల ఆరోపించారు వ్యక్తిగత గోప్యతను హరించే హక్కు ఎవరికీ లేదని ఇంతమంది ఫోన్ ట్యాప్ చేశారంటే దీనిపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆమె అన్నారు. వాస్తవాలను బయటపెడుతున్న మీడియాపై దాడులు చేయటంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తానని షర్మిల అన్నారు

## అందుబాటులోకి ఆర్థిక శాఖ భవనం



**విశాఖపట్నం, నవభూమి:-** రాష్ట్ర ఆర్థిక శాఖ పరిధిలోని విభాగాల కోసం జిల్లా పరిషత్ కార్యాలయం రోడ్డులోని జల వనరుల శాఖ కార్యాలయ ఆవరణలో నిర్మించిన బహుళ అంతస్థుల భవనం ఎట్టకేలకు వినియోగంలోకి వచ్చింది. ఐదు అంతస్థులు, యాభై వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించిన భవనంలోకి శుక్రవారం జిల్లా ఖజానా కార్యాలయాన్ని తరలించారు. జిల్లా ఖజానా విభాగం ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ గోవిందరావు కొత్త కార్యాలయంలో పూజలు చేశారు. అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు నితిన్, వెంకటేశ్వరరావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆనంద్, ఇతర ఉద్యోగులు కొత్త కార్యాలయంలో తమకు కేటాయించిన సీట్ల నుంచి విధులు నిర్వహించారు. కాగా భవనం మొదటి అంతస్థును జిల్లా ఖజానా కార్యాలయానికి కేటాయించారు. సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఇదే భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లోకి తరలించనున్నారు. రెండు నెలల్లో సబ్‌ట్రెజరీ కార్యాలయం ఇక్కడ నుంచే పనిచేస్తుందని ఇన్‌చార్జి డీడీ గోవిందరావు తెలిపారు. కలెక్టరేట్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న స్ట్రాంగ్ రూమ్ అక్కడే కొనసాగుతుందన్నారు.కాగా ఖజానా కార్యాలయం దశాబ్దాలుగా కలెక్టరేట్‌లోని గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో కొనసాగింది. అయితే ఫస్ట్ ఫ్లోర్ పైకప్పు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పలుమార్లు మరమ్మతులు చేశారు. అయినా వర్షాకాలం వస్తే ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించేవారు. రెండేళ్ల క్రితం ఫస్ట్ ఫ్లోర్‌లో ఒక వైపు పూర్తిగా కూలిపోయింది. మిగిలిన భాగం ఎప్పుడు కూలిపోతుందోనన్న ఆందోళన వ్యక్తమైంది. గత నెల గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఫస్ట్ ఫ్లోర్‌కు వచ్చే మెట్లు కూలిపోయి అటెండర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కలెక్టర్ స్పందించి వెంటనే కొత్త భవనంలోకి మార్చాలని ఆదేశించారు. కొత్త భవనంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తి కావడంతో శుక్రవారం ఖజానా కార్యాలయాన్ని తరలించారు.

# విధుల్లో అలసత్వం వద్దు: ఎమ్మెల్యే



**మిడుతూరు, నవభూమి:-** విధుల్లో అలసత్వం వద్దని ఎమ్మెల్యే జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శాఖలవారిగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ నారపల్లె చెరువు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు శివరామి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, జయరాముడు, రామస్వామి రెడ్డి, నాగేంద్ర, షబ్బు బాషా, నరసింహ గౌడు, రమణరెడ్డి, సోఫి సాహేబ్, అధికారులు పాల్గొన్నారు.మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం త్వరలో వస్తుందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. కాతా వారి నివాసం వద్ద టీడీపీ విస్తృతస్థాయి సమావేశం టీడీపీ మండల ఎన్నికల అబ్జర్వర్ నాగముని, టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.పాములపాడు: సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే జయసూర్య సూచించారు. పాములపాడులో క్లస్టర్, బూత్ ఇన్‌చార్జిలు, కో కన్వీనర్‌లు, టీడీపీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అబ్జర్వర్ షాబుద్దీన్, మండల కన్వీనర్ రవీంద్రరెడ్డి, తిమ్మారెడ్డి, హరినాథరెడ్డి, గోవిందు, వేణు, చంద్రశేఖర్, కృష్ణ, ఆదిరెడ్డి, కరీంబాషా, వెంకటేశ్వరరావు, ఆదిరెడ్డి, మోహన్‌గౌడ్, నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.కొత్తపల్లి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే జయసూర్య సూచించారు. కొత్తపల్లిలోని రాజరాజేశ్వరి పాఠశాల లో టీడీపీ మండల కన్వీనర్ నారపురెడ్డి అధ్యక్షతన మండల బూత్ యూనిట్ క్లస్టర్ క్లస్టర్లు, గ్రామ స్థాయి బూత్ ఇన్‌చార్జిలు, మండల కో కన్వీనర్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్, నాయకులు లింగస్వామిగౌడు, చంద్రశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, శివారెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, పాండురంగారెడ్డి, స్వామిరెడ్డి, జహరుల్లా, మోహన్, అమర్, శేఖర్, రహీంఖాన్, మన్సూర్, లింగన్న, రామిరెడ్డి పాల్గొన్నారు.

# బదిలీ వార్

**మచిలీపట్నం నవభూమి:-** జడ్పీ చైర్‌పర్సన్, సీఈవో విభేదాల నడుమ ఈనెల 9న 104 మంది ఉద్యోగుల బదిలీలు జరిగాయి. వీరిలో ఎంపీడీవోలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర విభాగాల ఉద్యోగులు ఉన్నారు. బదిలీలు జరిగినా, వారిలో చాలామంది ఇంతవరకు రిలీవ్ కాలేదు. కౌన్సెలింగ్‌కు ముందే కొంతమంది ఉద్యోగులకు పదోన్నతి ఇచ్చి కీలక ప్రాంతాలకు బదిలీ చేయటం కూడా వివాదాస్పదంగా మారింది.బదిలీ జరిగినా రిలీవ్ కాని ఉద్యోగులు జిల్లా పరిషత యాజమాన్యంలో పనిచేసే ఉద్యోగులకు ఈ నెల 9న బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. బదిలీ కోరుకున్న ఉద్యోగులు.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు తెచ్చుకున్నారు. శాసనసభ్యులు కొంతమంది ఉద్యోగులను తమ నియోజకవర్గంలో వద్దని కూడా లేఖలు ఇచ్చారు. వీటిలో మండల పరిషతలలో పనిచేసే ఎంపీడీవోలు, ఏవోలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. ప్రజాప్రతినిధులు వద్దని సిఫార్సు చేసిన ఉద్యోగులను వేరే నియోజకవర్గాలకు బదిలీ చేసి, ఖాళీ అయిన స్థానాల్లో ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన వారిని నియమించలేదు. జడ్పీ అధికారుల చిత్తానుసారం వేరే ఉద్యోగులను మండలాలకు



బదిలీ చేశారు. దీంతో ఈ బదిలీల జాబితాను పరిశీలించిన ఎమ్మెల్యేలు, మంత్రులు తాము సూచించిన వారిని కాకుండా వేరే ఉద్యోగులను బదిలీ చేయటంతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో బదిలీ అయిన ఉద్యోగులు వారికి కేటాయించిన మండలాల్లో చేరేందుకు అవకాశం లేకుండాపోయింది. 18 రోజులుగా ఉద్యోగులు తాము ఎక్కడ విధులు నిర్వహించాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.సంతకం పెట్టనన్న జడ్పీ చైర్‌పర్సన్ ఇష్టానుసారంగా బదిలీలు చేస్తే ఉత్తర్వులపై సంతకం పెట్టేది లేదని కౌన్సెలింగ్ జరిగే సమయంలోనే చైర్‌పర్సన్ ఉప్పాల హారిక చెప్పారు. అయినప్పటికీ జడ్పీ సీఈవో బదిలీల ప్రక్రియ నిర్వహించారు. ఈ బదిలీల అనంతరం పంచాయతీరాజ్ విభాగ కమిషనర్ ఆగిరిపల్లి మండలం పర్యటనకు రాగా, అక్కడకు వెళ్లిన జడ్పీ సీఈవో అన్ని విషయాలను ఆయనకు వివరించారు.

చైర్‌పర్సన్ సంతకం లేకున్నా.. ఆ ఫైలును తనకు పంపాలని కమిషనర్ చెప్పినట్లు ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు. సస్పెండ్ అయిన ఇద్దరు ఏవోలకు పోస్టింగులు ఇసుకకు సంబంధించిన వివరాలు సక్రమంగా చూపకపోవడం, ఇతరత్రా ఆరోపణలపై కంచికచర్ల మండల పరిషత కార్యాలయంలో పనిచేస్తున్న ఏవోను గతంలో సస్పెండ్ చేశారు. చాట్రాయి మండల పరిషత కార్యాలయంలో ఏవోగా పనిచేసే అధికారి ఒక్కరోజు ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఉండి మండల పరిషత నిధులు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలు డ్రా చేశాడు. ఈ విషయం వెలుగులోకి రావడంతో విచారణ చేసి అతడ్ని కూడా సస్పెండ్ చేశారు. ఈ ఇద్దరు ఏవోలకు ఇటీవల వేరే మండలాల్లో పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులిచ్చారు. ఈ బదిలీలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాకుండానే నిర్వహించారు. తన దృష్టికి రాకుండా బదిలీ ఎలా చేశారని ఆమె ఫైల్‌పై సంతకం చేయలేదు. ఈ ఇద్దరు ఏవోలకు పోస్టింగ్‌లు ఇచ్చే విషయంలో నగదు చేతులు మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఎవరెవరికి ఎంత నగదు ఇచ్చారో లిఖితపూర్వకంగా రాసిస్తే, విచారణ అనంతరం సంతకం పెడతానని చైర్‌పర్సన్ చెబుతున్నారు. అలాగే, కలిదిండి, రెడ్డిగూడెం మండలాల్లో ఖాళీలున్నా ఉద్యోగులను బదిలీ చేయలేదు. పమిడిముక్కల, మొవ్వ, విజయవాడ రూరల్ మండలాల్లో జూనియర్ అసిస్టెంట్లు, ఇతర విభాగాల ఉద్యోగులు వేరే మండలాలకు బదిలీ అయినా వారిని రిలీవ్ చేయలేదు. ఈ పరిణామాలన్నీ ఎటువైపునకు దారితీస్తాయనే అంశంపై జడ్పీలో చర్చ జరుగుతోంది.

# అంతా పెద్దవారే!

**విజయవాడ, నవభూమి:-** రూ.లక్ష పెట్టుబడి పెడితే, నెలకు రూ.6 వేలను వడ్డీగా చెల్లిస్తామని చెప్పి ఏజెంట్లు, ఖాతాదారులకు ఝలక్ ఇచ్చిన విజయవాడలోని అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్యతో పాటు కిరణ్ అనే ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. అయితే, ఆదిత్య చేసిన లీలలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. మొత్తం 1,200 మంది ఖాతాదారుల నుంచి రూ.300 కోట్లను పెట్టుబడిగా వసూలుచేసి బోర్డు తిప్పేయడంతో ఈయన లీలలు వెలుగులోకి వస్తున్నాయి.బాధితులుగా ప్రముఖులు ఆదిత్య.. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎదురుగా, ఈఎస్ఐ రోడ్డులో ఉన్న ఫార్చ్యూన్ హైట్స్‌లో అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నిర్వహిస్తున్నాడు. ఐదేళ్ల కిందట ప్రారంభించాడు. పెట్టుబడి పెట్టినవారికి నెలకు రూ.6 వేల వడ్డీని గత డిసెంబరు వరకు చెల్లించాడు. ఆ తర్వాత నుంచి చెల్లింపులు ఆలస్యమయ్యాయి. దీంతో కొంతమంది పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది. ఆదిత్య ఇస్తున్న వడ్డీ సాధారణ, మధ్యతరగతి వారినే కాదు.. ప్రముఖులను కూడా ఆకర్షించింది. రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు, వైద్యులు ఇక్కడ రూ.లక్షలు పెట్టుబడి పెట్టారు. రాష్ట్రమంత్రి అనుచరులు, కేంద్రమంత్రి సహాయకులు కూడా ఉన్నట్టు తెలిసింది. ఇలా పెట్టుబడులు పెట్టిన వారికి అసలు ఆదిత్య అంటే ఎవరో తెలియదు. అతని ముఖం కూడా చూడలేదు. కొంతమంది ప్రత్యక్షంగా వారి కుటుంబ సభ్యుల పేర్లతో పెట్టుబడులు పెట్టగా, మరికొందరు స్నేహితుల ద్వారా డబ్బు పెట్టించారు. ఒకప్పుడు భవానీపురం ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి, ఇప్పుడు నిఘా విభాగంలో పనిచేస్తున్న ఓ ఇన్‌స్పెక్టర్ రూ.50 లక్షలను తన స్నేహితుడి ద్వారా పెట్టుబడి పెట్టించాడు. అలాగే, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఏలూరు జిల్లాలకు చెందిన రాజకీయ నేతలు.. వారి అనుచరుల ద్వారా పెట్టుబడులు పెట్టించారు. ఆదిత్యతో పాటు అతడి స్నేహితుడినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పత్రికల్లో రావడంతో ఖాతాదారులు అద్విక ట్రేడింగ్ కంపెనీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఇప్పటికే మాచవరం పోలీసులు ఆదిత్య, కిరణ్‌పై కేసు నమోదు చేశారు. శుక్రవారం మరో 20 మంది బాధితులు పోలీసుల వద్దకు వచ్చి తమ గోడు చెప్పుకొన్నారు. కాగా, పోలీసులు ఆదిత్యను తీసుకుని అద్విక కార్యాలయానికి వెళ్లారు. లోపల రికార్డులను, పెట్టుబడిదారుల వివరాలను పరిశీలించారు. ఖాతాల వివరాలు తెలుసుకున్నారు. ఆదిత్య వెనుక ఇంకా మరికొంతమంది ఉన్నారని పోలీసులు గుర్తించారు.డిలీట్ చేసిన నెంబరెవరిది? పోలీసుల అదుపులో ఉన్న ఆదిత్య తన భార్య సుజాతతో మాట్లాడుకుంటానని ఓ కానిస్టేబుల్‌కు చెప్పాడు. దీంతో ఆ కానిస్టేబుల్ తన సెల్‌ఫోన్ ఇచ్చాడు. కొద్దిసేపు మాట్లాడిన తర్వాత డయల్ కాల్స్‌లో ఆ నెంబర్‌ను డిలీట్ చేసి ఫోన్ ఇచ్చాడు. ఇప్పుడు ఆ నెంబరు ఎవరిదన్నది ప్రశ్నగా మారింది. భార్య సుజాతతోనే మాట్లాడాడా, ఇంకెవరితోనైనా సంభాషించాడా అన్నది సస్పెన్స్‌గా ఉంది.'అద్విక' పేరుతో మోసం అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు ఫార్చ్యూన్ హైట్స్ మొదటి అంతస్థులో జరుగుతుండగా, అద్విక మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ అనే మరో సంస్థను గురునానక్ కాలనీలో నిర్వహిస్తున్నారు. వివిధ ప్రైవేట్ బ్యాంకుల్లో మేనేజర్ల హోదాల్లో పనిచేసిన కొంతమంది కలిసి ఈ సొసైటీని గత నవంబరులో ఏర్పాటు చేసుకున్నారు. దీన్ని ఆదిత్య తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తం 14 మంది ఒక్కొక్కరు రూ.5 లక్షల చొప్పున పెట్టుబడి పెట్టి ఈ సొసైటీ నడుపుతున్నారు. దీనికి ఉన్న అద్విక పేరు తన ట్రేడింగ్ కంపెనీ పేరుతో కలవడంతో మొత్తం ఈ సొసైటీ తనదని ఆదిత్య చెప్పుకొన్నాడు. ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారందరికీ ఇదే చెప్పాడు. అద్విక మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రారంభించాక బ్యాంకింగ్ రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని చైర్మన్‌గా



నియమించాలని నిర్ణయించుకున్నారు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్‌లో పనిచేసిన కిరణ్ అనే వ్యక్తికి సొసైటీలోని సభ్యులు ఈ విషయం చెప్పారు. అప్పుడు కిరణ్ ఆదిత్య భార్య సుజాతను వారికి పరిచయం చేశాడు. కొటక్ మహేంద్ర బ్యాంక్‌లో గోల్డ్‌లోన్ విభాగంలో పనిచేసిన అనుభవం ఉండటంతో సుజాతను చైర్మన్ చేశారు. ఈ సొసైటీ ప్రారంభోత్సవానికి ట్రేడింగ్ కంపెనీలో సభ్యులుగా ఉన్న వారందరినీ ఆదిత్య పిలిచాడు. అప్పటికే ఈ సొసైటీ తమదేనని బిల్డప్ ఇచ్చాడు. తర్వాత అద్విక మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ తనదేనని ఆదిత్య చెప్పుకొంటున్న విషయం సొసైటీ పాలకవర్గానికి తెలిసింది. దీంతో చైర్మన్‌గా ఉన్న సుజాతను పిలిచి అడిగారు. సొసైటీ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఐదారుసార్లు మాత్రమే ఈ కార్యాలయానికి వచ్చిన ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 10న పదవికి రాజీనామా చేసింది.అరెస్టుకు ముందు సమావేశంపోలీసులు అరెస్టు చేయడానికి ముందు ఆదిత్య ఏజెంట్లతో సమావేశం నిర్వహించాడు. అప్పటికే నష్టాలు ఉన్నాయని తెలిసినా ఏజెంట్లను నమ్మించే ప్రయత్నం ఈ సమావేశంలో చేశాడు. తనను నమ్మితే మొత్తం చెల్లింపులు చేస్తానని భరోసా ఇచ్చాడు. పెట్టుబడులుగా వసూలు చేసిన నిధులను ఆదిత్య హవాలా మార్గంలో దుబాయికి మళ్లించినట్టు పోలీసులు గుర్తించారు. దుబాయిలో షబానా అనే ట్రేడింగ్ కంపెనీకి ఈ డబ్బు వెళ్లింది. కొద్దిరోజుల కిందట ఆదిత్య తన పుట్టినరోజు వేడుకలను వైజాగ్‌లోని స్టార్ హోటల్‌లో నిర్వహించాడు. దీనికి అక్షరాలా రూ.70 లక్షలు ఖర్చయ్యింది. విజయవాడ నుంచి ఏజెంట్లను, ఉద్యోగులను విమానంలో అక్కడికి తీసుకెళ్లాడు. అంతేకాదు.. ఆదిత్య శృంగారలీలలు కూడా బయటపడుతున్నాయి. ఆదిత్య ల్యాప్‌టాప్‌ను పోలీసులు విశ్లేషించగా, అందమైన అమ్మాయిలు, ఆదిత్య నగ్నంగా ఉన్న వీడియోలను పోలీసులు గుర్తించారు. ఈ అందమైన అమ్మాయిల ఫొటోలను ఆయన ఒక ఫోల్డర్‌లో భద్రపరిచాడు.

## భక్తులు దానం చేసిన గోవులు అమ్మకానికి..



**నాగులుప్పలపాడు, నవభూమి:-** దేశంలో గోమాతలను పూజించే సంస్కృతి మనది.. అవి అంటే ఎనలేని భక్తిభావం ఇమిడి ఉంది.. అలాంటి గోవులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా తమకు తోచిన రీతిలో కాపాడుతుంటారు. అలాంటిది, కాషాయం ధరించిన వ్యక్తి సాక్షాత్తు గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ వాటిని అమ్మకానికి పెట్టి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాగులుప్పలపాడు మండలం చదలవాడలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే...నిత్యం కాషాయి వస్త్రాలు ధరించి ఉండే చదలవాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి వరప్రసాదరావు కొన్నేళ్ల క్రితం చీర్వానుప్పలపాడురోడ్డులోని శ్రీఆంజనేయస్వామి దేవస్థానం వద్ద మఠంలో వృద్ధాశ్రమం నడుపుతుండేవాడు. అప్పట్లో దేవస్థానానికి పలువురు భక్తులు, దాతలు గోవులను దానంగా ఇచ్చారు. వాటి సంరక్షణకు అవసరమైన గడ్డి, తవుడు ఇతరత్రావి కూడా దాతలే సమకూర్చుకొంటూ వస్తున్నారు. గోవుల సంరక్షణకు భక్తుల సహకారంతో షెడ్లను కూడా నిర్మించారు. కొద్ది రోజుల క్రితం వృద్ధాశ్రమం మూతపడింది. మొత్తం 22 గోవులున్నాయి. ఇటీవల వాటిని చిలకలూరిపేటకు చెందిన కొందరు వ్యక్తులకు సర్పంచ్ అమ్మకానికి పెట్టారు. వాటిని లారీలలో ఎక్కించి తరలించే ప్రయత్నం చేస్తుండగా దేవస్థాన ఈవో అనిల్‌కుమార్, గ్రామ టీడీపీ నాయకులు బోయిడి బ్రహ్మరాజు, పలువురు గ్రామస్థులు అడ్డుకోవడంతో వ్యాపారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దేవస్థానానికి దాతలు ఇచ్చిన గోవులను అమ్ముకోవడం మంచి పద్ధతి కాదని సర్పంచ్‌ను ఈవో అనిల్ హెచ్చరించారు. దీంతో సర్పంచ్ గోవుల సంరక్షణ బాధ్యత తాను తీసుకోనని, వాటి కోసం నిర్మించిన షెడ్లలోని ఫ్యాన్లు, ఇతర సామన్లను తొలగించారు. ఇన్నాళ్లు గోవుల సంరక్షణ చూసింది తానేనని, వాటిపై హక్కు తనకే ఉందని తనను అమ్ముకోనివ్వకుండా అడ్డుకొంటున్నారని రెండు రోజుల అనంతరం ఈవోపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు కూడా వెనకాడలేదు. ఆ విషయం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ పరిధిలో తేల్చుకోవాలని పోలీసులు సలహా ఇవ్వడంతో గోవుల ఆలనాపాలనాను వదిలేశారు. వాటి దుస్థితికి చలించిన గ్రామానికి చెందిన ఓ రైతు వాటి సంరక్షణను చూస్తున్నారు. దాంతో సర్పంచ్ తీరుపై గ్రామస్థులు మండిపడుతున్నారు.

## రుచిగా.. శుచిగా...



**దొనకొండ, నవభూమి:-** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని టీడీపీ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి అన్ని పాఠశాలలకు సన్నబియ్యాన్ని అధికారులు సరఫరా చేశారు. ఈ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రతి బస్తాకు క్యూఆర్ కోడ్‌తో ట్యాగ్‌ను ఏర్పాటు చేసి 25 కేజీల బస్తాను పాఠశాలలకు సరఫరా చేశారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీ పరిధిలో 69 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో ప్రస్తుతం 4,227 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలు పునఃప్రారంభం నుంచి మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో తయారు చేయించి విద్యార్థులకు అందజేస్తున్నారు. విద్యార్థులు రుచికరంగా ఉందంటూ తృప్తిగా భోజనం చేస్తున్నారు. ఇంటి భోజనం లాగే ఉందని విద్యార్థులు ఆనందపడుతున్నారు. గతంలో లావు బియ్యంతో నిర్వహించే మధ్యాహ్న భోజనం తినలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో కొంతమంది ఇళ్లకు వెళ్లి తినిరావటం, మరికొందరు క్యారేజీలు తెచ్చుకొని తినేవారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తుండటంపై తల్లిదండ్రులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డెంకాడ టీడీపీలో భగ్గుమన్న విభేదాలు

**డెంకాడ, నవభూమి:-** డెంకాడ మండలంలోని తెలుగుదేశం పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి. గత కొంతకాలంగా కొనసాగుతున్న వర్గ విభేదాలు శుక్రవారం పరిశీలకుడు కనకల మురళీమోహన్ సమక్షంలో బయటపడ్డాయి. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామ కమిటీ ఎన్నికల్లో 26 గ్రామ కమిటీలకు 19 గ్రామ కమిటీల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. డెంకాడ, పెదతాడివాడ, సింగవరం, మోదవలస, చింతలవలస, డి.కొల్లాం, బొద్దువలస గ్రామాలకు సంబంధించి అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికల విషయంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ వర్గాల నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే నెట్టుకుంటూ... గలాటాకు దిగారు. దీంతో నెల్లిమర్ల పార్టీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, పరిశీలకుడు కనకల మురళీమోహన్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌లు మిగిలిన ఏడు గ్రామ కమిటీ ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, ఫాణిరాజు, ప్రదీప్‌రాజు, విద్యాసాగరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

